ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం | 18 | మే | 2024 పేజీలు: 4

## క్రీడా స్ఫూర్తితో దుస్తుల పంపిణీ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17 (ప్రజాజ్యోతి) : సూర్యాపేట జిల్లా లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకలవ్య కబడ్డీ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణీ చేసిన శ్రీరామ దస్తావేజులేకరి రాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సూర్యాపేట జిల్లాలోనే కాదు రాష్ట్రస్థాయిలో రాణించి రాష్ట్రానికి,జిల్లాకి,తమ గ్రామానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండవ రాము,అంతటి శ్రీను,రాంబాబు,చారి,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటిని

# పూర్తి చేయాలి

**అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటిని పాఠశాలలు ప్రారంభం నాటికి పూర్తి చేయాలి**

**పాఠశాల పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు ఒక జత బట్టలను తప్పనిసరిగా ఇవ్వాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లు ఆదేశం**




నల్లగొండ మే 17(ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నింటిని పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో పనులు చేపట్టడం వల్ల పాఠశాలలో ఎంతో పురోగతి కనిపిస్తున్నదని, అన్ని జిల్లాలలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫామ్ పంపిణీపై మాట్లాడుతూ 17 జిల్లాలకు బట్టలు పంపించడం జరిగిందని, తక్కిన జిల్లాలకు ఈ నెల 20 లోగా అందజేస్తామని, అన్ని జిల్లాలలో పాఠశాలల ప్రారంభం ..మిగతా 2లో



## ఈ నెల 25 నుండి జూన్ 3 వరకు ఇన్నర్ సప్లిమెంటరి పరీక్షలు

**అన్ని శాఖల సమన్వయంతో నల్గొండ జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి**

నల్లగొండ మే 17(ప్రజాజ్యోతి): ఈనెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను, గట్టి పోలీస్ బందోబస్తు తో పాటు, 144 సెక్షన్ ను విధించాలని పోలీస్ అధికారులను, జవాబు పత్రాలను డిఆర్సి కేంద్రానికి పంపించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఉదయం మధ్యాహ్నం రెండు పూటలా ఏఎన్ఎం లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ ..మిగతా 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని ఆదరించాలి

**మాజీ ఎంపీ బడుగుల**

**ఈనెల 21న పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం**

మిర్యాలగూడ, మే 17, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు... పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బి ఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుమారు 4.73 లక్షల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, మిర్యాలగూడ నియోజకవర్గంలో 14,854 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల స్థానంలో గత నాలుగు పర్యాయాలు తమ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారని, ఈసారి కూడా విజయం తమదే అని ధీమా వ్యక్తం చేశారు. కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న నమ్మే పరిస్థితుల్లో పట్టబద్రులు లేరని అన్నారు. తమ అభ్యర్థి బిట్స్ పిలానీ చేసిన ఉన్నత విద్యావంతుడని, కోట్ల రూపాయల ఆదాయాన్ని, విదేశీ కొలువుని వదులుకొని ప్రజల గొంతుకగా చట్టసభల్లో ప్రశ్నించేందుకు రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. మా ప్రభుత్వంలోనే పట్టభద్రులకు న్యాయం జరిగిందని అన్నారు. 1.64 లక్షల ఉద్యోగాలు తాము కల్పించామని, ప్రైవేటు రంగంలో ..మిగతా 2లో





## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటిని

# పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

నాటికి కనీసం ఒక జత డ్రెస్ అయినా కుట్టించి విద్యార్థులకు ఇవ్వాలని చెప్పారు. ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటిని ఈ నెలాఖరు నాటికి పరిష్కరించాలని, అలాగే ప్రజావాణి పిటిషన్లు సైతం పరిష్కరించాలన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు లో భాగంగా మిగిలిపోయిన ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని అలాగే ఆక్షన్ ధాన్యాన్ని సైతం త్వరగా లిఫ్ట్ చేసేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఈఓ భిక్షపతి, డిఆర్డిఓ నాగిరెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ నాగేశ్వర్ రావు,డి సి ఓ కరుణాకర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని ఆదరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

మరో 20 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ ఈ నెల 21న మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నామనితెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, మోసిన్ అలీ, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పిల్లుట్ల బాబయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పుల్లూరు ఉపేందర్ గుప్తా చే హనుమాన్ భక్తులకు అన్నప్రసాద భిక్షా



రాజాపేట, మే 17 (ప్రజా జ్యోతి)రాజాపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు నాగభూషణం చిన్న కుమారుడు, ఎస్వి బిల్డర్స్, డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గుప్తా శనివారం రాజాపేట లో హనుమాన్ మాలధారణ దీక్ష భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నారు. శుక్రవారం శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్టు సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు వివరాలు తెలిపారు. ఆలయంలో హనుమాన్ దీక్ష మాలధారణ భక్తులచే మొదటగా శ్రీ స్వామివారికి పూజా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అనంతరం ఉపేందర్ సహకారంతో అన్నప్రసాద బిక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ పేరుతో గ్రామంలో మృతి చెందిన కుటుంబాల బంధువులకు సభ్యులకు భోజనం వసతి కల్పిస్తూ వస్తున్న ఉపేందర్ గుప్తా హనుమాన్ భక్తులకు భిక్షా కార్యక్రమం చేపట్టడం సంతోషకరమైన విషయమని పలువురు ఆయనను అభినందించారు. హైదరాబాదులో పలు ఆస్పత్రుల వద్ద నిత్యం అల్పాహారం భోజన వసతి ఉపేందర్ సేవలు ఆదర్శమన్నారు.

# ఈ నెల 25 నుండి జూన్ 3 వరకు ఇన్నర్ సప్లిమెంటరి పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

పాకెట్లను సైతం సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను,ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 8 గంటల నుండి అన్ని పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా తగినన్ని బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ తో పాటు, జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించేలా సహకారం అందించాలని కోరారు. కాగా ఈనెల 24 నుండి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు



జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరగనుండగా, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆర్ దస్రు, అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ సుధీర్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఫీ అహ్మద్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ శంకర్ నాయక్, డిప్యూటీ ఆర్ ఎం మాధవి, ఇతర అధికారులు హాజరయ్యారు.

# యువకుడి వేధింపులు తాళలేక మైనర్ ఆత్మహత్య

**నిందితుడిపై పలు సెక్షన్ల తో కేసునమోదు**



మిర్యాలగూడ, మే 17, ( ప్రజా జ్యోతి ): ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు తాళలేక మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు,రూరల్ ఎస్సై కే నరేష్ కుమార్ కథనం మేరకు ఊట్లపల్లి గ్రామానికి చెందిన 17 సంవత్సరాల దళిత మైనర్ బాలిక మిర్యాలగూడ పట్టణంలో పారామెడికల్ కోర్స్ అభ్యసిస్తుంది. సమీప గ్రామమైన తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన యువకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో సదరు బాలికను వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. శుక్రవారం బాలిక తల్లి యధావిధిగా కూలీ పనులకు వెళ్లడంతో ఇంట్లో బాలిక ఒంటరిగా ఉండటం గమనించిన నిందితుడు ఇంటికి వెళ్లి ప్రేమ పేరుతో వేధించడంతోపాటు, సెల్ఫోన్ గుంజుకొని భౌతిక దాడికి పాల్పడ్డాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో మనస్థాపానికి గురైన బాలిక ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. గమనించిన బంధువులు ఏరియా ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబానికి ఎదిగిన కూతురు కూడా మరణించడంతో తల్లి, బంధువులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. వారి రోదనాలతో ఏరియా ఆసుపత్రి విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో తదితర పలు సెక్షన్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు పరిశీలించారు. సంఘటన పై కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలి – మాల మహానాడు నాయకుల డిమాండ్**

మైనర్ దళిత బాలికపై ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడి ఆమె మృతికి కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి డిమాండ్ చేశాడు. శుక్రవారం బాలిక మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని నినదించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాడుగుల శ్రీనివాస్, బెజ్జం సాయి, నాగటి జోసెఫ్, బొప్పని నాగేష్ తదితరులు ఉన్నారు.



# సర్క్యులర్ నెంబర్ 333ను రద్దు చెయ్యాలి

**కంబాలపల్లి ఆనంద్**

కొండమల్లేపల్లి మే 17 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలం కొల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పనులకు నిధులు కుదిస్తూ ఆన్ లైన్ ఫొటోస్ అప్లోడ్ పేరుతో ఉపాధి హామీ పథకం పనికి దూరం చేస్తుందని ఆరోపించారు. పని ప్రదేశంలో ఫోన్ సిగ్నల్స్ లేని దగ్గర ఫొటోస్ అప్లోడ్



కాకుంటే పనిచేసిన కూలీలకు వేతనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం ఏర్పడి నాటినుండి నేటి వరకు ఉపాధి కూలీలకు పారా పలుగు, తట్ట ,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వలేదు పని దగ్గర నీడకు టెంట్లు, మెడికల్ బాక్స్, త్రాగునీరు సౌకర్యం కల్పించడం లేదని వారు అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రోజు కూలి 600 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించి మనిషికో ఉపాధి జాబ్ కార్డు ఇవ్వాలని క్యూబిక్ మీటర్లు కొలతలు ఉపాధి పనిలో రద్దుచేసి మొబైల్ సిస్టం పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కూలీలు వాస్కులయాదయ్య ,యాదమ్మశాంతి తదితరులు పాల్గొన్నారు.

# 30వేల బియ్యపు గింజలపై లక్ష్మీ నరసింహ స్వామి నామాలు

**భక్తిపరవశంతో చిన్నారి నివేదన...**

**కళ్యాణోత్సవ తలంబ్రాలుగా సమర్పణ**

మిర్యాలగూడ, మే 17, ( ప్రజా జ్యోతి ): దేవదేవునికి... చిరు కానుకగా.. ఓ బాలిక... మౌన వ్రతంతో.. ఉపవాస దీక్షలతో... బియ్యపు గింజలపై మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి నామాలు లిఖించింది... వాటిని ఈ నెల 21న జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి తలంబ్రాలు గా సమర్పించేందుకు సిద్ధమవుతుంది. ఆమె అకుంఠిత భక్తి భావానికి పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.







మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుంటూరు శ్రీనివాస్, శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె గేయ వర్షిని. ఈనెల 21న మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలుగా లక్ష్మీ నరసింహ స్వామి వారి పేరు లిఖించిన బియ్యపు గింజలను సమర్పించనున్నట్లు బాలిక తండ్రి గుంటూరు శ్రీనివాస్ తెలిపారు. 2005లో మట్టపల్లి క్షేత్రాన్ని దర్శించుకున్న సందర్భంలో కుటుంబ సభ్యులంతా కలిసి స్వామివార్ల పేర్లను బియ్యపు గింజల పై లిఖిస్తామని, వాటిని అక్షితలుగా సమర్పిస్తామని మొక్కుకున్నామని అన్నారు. ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి బాలిక అత్యంత భక్తిశ్రద్ధలతో మౌనవ్రతం, ఉపవాస దీక్షలను పాటిస్తూ నిత్యం ఐదు,ఆరు గంటల పాటు బియ్యపు గింజలపై లక్ష్మీ నరసింహ స్వామి నామాన్ని లికిస్తూ ఇప్పటివరకు సుమారుగా 27 వేల పైగా గింజలపై పేర్లు లిఖించింది. కళ్యాణోత్సవ ముహూర్తానికి సుమారు 30 వేల గింజలపై నామాలను లిఖించి దీక్షను పూర్తి చేయనన్నట్లు తెలిపారు.వాటిని మట్టపల్లి క్షేత్రంలో జరిగే కళ్యాణోత్సవానికి తలంబ్రాలుగా సమర్పించ నున్నట్లు తెలిపారు. స్వామివారి నామాలను లిఖించే అదృష్టం తమకు కలిగినందుకు బాలిక కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాలిక నిర్వహిస్తున్న ఈ భక్తి క్రతువు కు కాలనీవాసులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.




## తహసీల్దార్ కార్యాలయంలో దొంగతనం

గరిడేపల్లి మే 17(ప్రజా జ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో దొంగలు ఉపయోగంలో లేని బ్యాటరీ దొంగిలించిన సంఘటన గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది. ఉదయాన్నే కార్యాలయానికి వచ్చిన అటెండర్ కార్యాల యం వెనుక గేట్ తాళం పగులకొట్టి ఉండడం చూసి దొంగలు పడ్డ విషయాన్ని అధికారులకు సమాచారం అందించగా, కార్యాలయానికి వచ్చిన అధికారులు అన్ని గదులు పరిశీలించిన అనంతరం ఉపయోగంలో లేని బ్యాటరీ ఒకటే పోయిందని,రికార్డులు కానీ,ఇతర సామాగ్రి గాని దొంగిలించబడలేదని తెలిపారు.

## పెనుగాలులకు విరిగిన మామిడి చెట్లు

**అకాల వర్షంతో అపార నష్టం.**

**ప్రభుత్వం ఆదుకోవాలని పండ్ల తోట రైతుల వినతి**



నడిగూడెం, మే 17, ప్రజా జ్యోతి: గురువారం సాయంత్రం వీసిన పెనుగాలులకు మండలములోని రామాపురం, ఏక్లాస్ ఖాన్ పేట , తెల్లబల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం , కరివిరాల ,కేశవాపురం గ్రామాలలో మామిడి, నిమ్మ ,కాయ చెట్ల కొమ్మలు విరిగి పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని పండ్ల తోటల సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తెలిపారు. మండలంలో సుమారు 1500 ఎకరాలకు పైగా పండ్ల తోటలు ఉన్నాయని, ఈ సీజన్లో నాలుగు సార్లు అకాల వర్షాలు పెనుగాళ్లు వచ్చి పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతి రైతు భూసారాన్ని తెలుసుకొని ఎరువులు వాడాలి

**కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్**

గరిడేపల్లి మే 17(ప్రజా జ్యోతి): ప్రతి రైతు భూసారాన్ని తెలుసుకొని ఎరువులు వాడుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గారకుంట తండాలో భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై చేపట్టిన అవగాహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా అదిక, సుస్థిర దిగుబడులు పొందవచ్చని అన్నారు. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణమే కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చునని అన్నారు. రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి పంపించినట్లయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానంలో ఏమైనా సందేహాలు ఉంటే 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది ఎ.నరేష్, బచ్చు వెంకటేశ్వర్లు,రైతులు జి. నరేందర్ నాయక్,జి.కళ్యాణి, సరోజన,బి.గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పులను పంపిణీ



నాగారం మే17 ప్రజా జ్యోతి: ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామం అంగన్వాడీ టీచర్(బిఎల్ఓ) మల్లెపాక కవిత శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓ కవిత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని,ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మల్లెపాక యాకయ్య,పందిరి శృతి,శాగంటి యమున,శాగంటి మానస సాయి,శాగంటి గాయత్రి,శాగంటి శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాములుకు పలువురు నివాళులు

నాగారం మే 17 ప్రజా జ్యోతి: నాగారం మండల కేంద్రానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున గారి తండ్రిగారు చిప్పలపల్లి రాములు అనారోగ్యంతో గురువారం మృతి చెందగా ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన మహారాజ్, కడారి యాదవ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకన్న, మల్లేష్ ,యాదగిరి, నరసింహ తదితర నాయకులు ఉన్నారు.



## ఎంబిబిఎస్.పిజిలో 266వ, ర్యాంకుతో ఉచిత పిజి సీటు పొందిన ధర్మ సౌమ్య



రాజపేట, మే 17 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలంలోని నమిల గ్రామానికి చెందిన ధర్మ సౌమ్య పీజీ లో 266 ర్యాంక్ సాధించి ఉచిత సీటును దక్కించుకుంది. నమిల గ్రామానికి చెందిన మాజీ పట్వారి ధర్మ గోపాల్ రెడ్డి సుకన్యల కూతురు అయిన ధర్మ సౌమ్య ఎంబిబిఎస్ లో అత్యుత్తమైన ర్యాంకు సాధించి రిమ్స్ లో ఉచిత సీటును సంపాదించుకొని ఉత్తమ మార్కులతో ఎంబిబిఎస్ 222 ర్యాంక్ సాధించి ఉత్తీర్ణురాలయింది. పీజీ ప్రవేశ పరీక్షలో 266వ, ర్యాంకు సాధించి కాకతీయ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటును దక్కించుకుంది. ఓసి సామాజిక వర్గానికి చెందినప్పటికీ, గ్రామీణ ప్రాంతానికి చెంది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సౌమ్యకు ప్రభుత్వ సీటు వరించింది. సరస్వతి కటాక్షం ఉన్న చదువుల తల్లి సౌమ్యను పలువురు అభినందించి ప్రశంసిస్తున్నారు. పీజీలో గైనకాలజిస్ట్ కోర్సును చదువుతున్నట్లు పేదల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తన సేవలను అందించనున్నట్లు సౌమ్య తెలిపారు.

## ఘనంగా శానంపూడి అంకిరెడ్డి 25వ వర్ధంతి



మఠంపల్లి మే 17 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో శానంపూడి అంకిరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నల్లగొండ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు,ఈ సందర్భంగా సైదిరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామానికి అంకిరెడ్డి చేసిన సేవలను గుర్తుచేశారు.అంకిరెడ్డి ఆశయాలకు కొనసాగింపుగా గ్రామ ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని,రాజకీయాలకు అతీతంగా గ్రామప్రజలు కలిసిమెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదిరెడ్డి కుటుంబ సభ్యులు,మిత్రులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల లో పనులు వేగవంతం చేయాలి

**సీ ఎస్ శాంత కుమారి**







భువనగిరి,మే 17 (ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటినీ పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి పూర్తి చేయాలని ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం నాడు ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ధాన్యం కొనుగోలు అంశాలపై సమీక్షిస్తూ.పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలని,పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్లను అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, మంజూరు అయి ఇప్పటివరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సూచించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ సంబంధించి స్వయంసహాయక సంఘాల ద్వారా,కుట్టించాలని, పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారాలు సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ మానిటరింగ్,చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు,పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా మిగిలిపోయిన ధాన్యం,సేకరణను వెంటనే పూర్తి చేయాలని,అక్షన్ ధాన్యాన్ని సైతం త్వరగా లిఫ్ట్ చేసేలా చూడాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే,గంగాధర్, జిల్లా,రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్షాలోమ్,అధికారులు పాల్గొన్నారు.

## లేఅవుట్ పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు

నాంపల్లి,మే,17(ప్రజాజ్యోతి):గత రెండు రోజుల నుండి నాంపల్లి మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఆల్ ఎంప్లాయిస్ భవన్ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న పనులు నిలిపివేయాలని గ్రామ కార్యదర్శి నోటీసులు ఇచ్చినప్పటికీ పనులు నిలిపివేయడం లేదని నాంపల్లి మండల ఆల్ ఎంప్లాయిస్ భవన స్థల నాయకులు గేర నర్సింహ, కత్తి కృష్ణారెడ్డి, గాదెపాక రామచంద్రం మరియు సిలువేరు నారాయణ లు విలేకరుల సమక్షంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి మండలంలో గత రెండు రోజులుగా గ్రామ కార్యదర్శి అనుమతి లేకుండా లేఅవుట్ పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తుంటే గ్రామ కార్యదర్శి నోటీసు ఇవ్వడంలో విఫలమవుతున్నారని, పని నిలిపివేసే విషయంలో ఇబ్బంది పడుతున్నాడనీ, భూమి కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ పనులు నిర్విరంగా జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటున్నాడని రేపు పనులు నిలిపివేయని సందర్భంలో వారి పైన జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

నాంపల్లి పంచాయతీ కార్యదర్శి వివరణ: లే అవుట్ పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు వెంటనే పనులు నిలిపివేయాలని, ప్రస్తుతం ఎలాంటి పర్మిషన్ లేదని స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు వాసవి మాత జయంతి

కొండ మల్లేపల్లి మే 17 ప్రజా జ్యోతి: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతిని పురస్కరించుకొని నేడు కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక సాగర్ రోడ్ లో గల వాసవి మాత దేవాలయంలో ఆలయ కమిటీ ,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు ఊరే జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మాదిగ జెఎస్సి ఉపాధ్యక్షుడిగా.. వస్కుల గణేష్



చౌటుప్పల్ మే 17 ( ప్రజా జ్యోతి ) మాదిగ జె ఎస్సి నారాయణపురం మండల ఉపాధ్యక్షుడిగా గుజ్జ గ్రామానికి చెందిన వస్కుల గణేష్ ఎన్నికయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి మేడి చంద్ర స్వామి నియామక పత్రాన్ని వస్కుల గణేష్ కు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వస్కుల గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పిడమర్తి రవి, మేడి చంద్ర శేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.మాదిగ జేఎస్సి సంఘం బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

## పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మైనారిటీ నాయకులు ఎండీ ఫయాజ్**



భువనగిరి, మే 17 (ప్రజాజ్యోతి): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి,ఏనుగుల రాకేష్ రెడ్డి ని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని మైనారిటీ లను కోరిని బి ఆర్ ఎస్ నాయకులు ఎండీ ఫయాజ్ ఈ సందర్బంగా ఫయాజ్,మాట్లాడుతూ విద్యావంతుడు స్నేహ శీలి కష్ట కాలంలో,సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా, ఆదుకున్న ప్రజా సేవకుడు రాకేష్ రెడ్డి,అని కొనియాడారు అదే విధంగా,నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయివేట్ పాఠశాల సమస్యలు తీర్చడం మరియు ప్రయివేట్ కళా శాలలో,పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం లో ప్రభుత్వం తో నేరుగా,మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు సమస్యలన్నీ పరిష్కార%శీ% కావాలంటే పట్ట బద్రులైన మైనారిటీ, విద్యార్థులు ఉద్యోగులు, ఉపాద్యాయులు అధ్యాపకులు,ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే, మైనారిటీ పట్ట బద్రులందరూ రాకేష్ రెడ్డి 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## రఘునాధస్వామి మాస కళ్యానోత్సవ వేడుకలు

అనంతగిరి మే17హా (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ రఘునాధస్వామి ఆలయంలో శుక్రవారం ప్రారంభమైన మాస కళ్యానోత్సవము వేడుకలను వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శుద్ధ నవమి నాడు కళ్యాణం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఓరుగంటి రమేష్ – లక్ష్మి దంపతులు చేతుల మీదగా కళ్యాణం జరిపించినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో కొండపల్లి వాసు,సాధు బ్రహ్మనందం, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

